క్లుప్తంగా

రాష్ట్ర చదరంగం పోటీలు విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సుల్తానాబాద్: రాష్ట్ర చదరంగ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పోటీల పోస్టర్, బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ నెల 8న జగన్ చెస్ అకాడమీ వైశ్య సేవా కేంద్రం సౌజన్యంతో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో జరిగే రాష్ట్రస్థాయి తెలంగాణ ర్యాపిడ్ చదరంగం పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించారు. జూనియర్, సీనియర్ జట్లతోపాటు చదరంగ పోటీలు పాల్గొనేవారు నేరుగా పాల్గొనవచ్చని వివరించారు. పిల్లల ఏకాగ్రతకు, మేథాశక్తికి చదరంగం పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, కృష్ణ ఆర్గనైజర్స్ తాటిపల్లి సతీశ్ బాబు, కోడూరు శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం



సాయం అందిస్తున్న యువసేన సభ్యులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన చిప్పకుర్తి శివానికి ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు సేకరించిన రూ.20 వేలను శనివారం శివానికి అందజేశారు. శివాని గత కొద్ది నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా యువసేన సభ్యులు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకుడు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు జంగపెల్లి సతీష్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మల్యాల శేఖర్, మోర ప్రశాంత్, జంగపెల్లి రవి, మల్లారపు అరుణ్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



కట్టడాలను తొలగిస్తున్న అధికారులు

ముత్తారం: మండలకేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్‌పై ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సర్వే నంబర్ 72 లో కేశనపల్లి గ్రామానికి చెందిన పరికిపండ్ల రాయమల్లుకు భూమి ఉంది. ఈ భూమిలోకి వెళ్లకుండా కెనాల్‌పై మట్టికుప్పలతో పాటు గోడలు అడ్డంగా ఉన్నాయని హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేయగా తొలగించి రోడ్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సారెస్పీ డీఈ రాజేంద్ర నాథ్ రవీంద్రనాథ్, ఏఈ సమీర్, ఎస్సైలు బేతి రాములు, దివ్య పాల్గొన్నారు.

మాతా శిశు కేంద్రం వద్ద కళాజాత



అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక కళాకారులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని మాతాశిశు ఆరోగ్యకేంద్రం వద్ద సాంస్కృతిక కళాకారులు పరిసరాల పరిశుభ్రత – ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలిచ్చారు. ఆస్పత్రిలోని బయోవేస్టేజ్ ను నిబంధనల మేరకు కట్టుదిట్టంగా తరలించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డీసీహెచ్ఎస్ శ్రీధర్ అన్నారు. ప్రజలందరిలో అవగాహన పెంచితే రోగాలు దరిచేరవన్నారు. సూపరింటెండెంట్ శౌరయ్య, డాక్టర్ రమాకాంత్, శంకర్, సూపరింటెండెంట్, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పక్కాభవనానికి నిధులు మంజూరు

ఓదెల: మండలంలోని కొలనూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పక్కా భవనానికి నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం)కింద రూ.కోటిన్నర లక్షలు మంజూరైనట్లు జిల్లావైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టెండర్ పూర్తయినట్లు జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పక్కాభవనానికి నిధుల మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నయా జోష్..!

- కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం
- జోరుగా చికెన్, కేక్‌ల అమ్మకాలు
- ఏరులై పారిన మద్యం
- పలు చోట్ల ముందస్తు వేడుకలు





ఈసాలతక్కళ్లపల్లి పాఠశాలలో వేడుకలు





మంథనిలో షాపుల వద్ద కేకులు కొనుగోలు చేస్తున్న స్థానికులు, పెద్దపల్లిలో మహిళల సంబరాలు



చిన్నారులతో చైర్‌పర్సన్ సంబురాలు



పెద్దపల్లిలో డ్రంకెన్‌డ్రైవ్ టెస్టు చేస్తున్న పోలీసులు



మంథని: పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న టీచర్లు

తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చిన 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఆనందాన్ని పంచే 2023 కు వెల్‌కం చెబుతూ శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్‌లను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బేకరీలు, స్వీటు దుకాణాలు, చికెన్, మటన్ సెంటర్లలో సందడిగా మారాయి. అలాగే రంగవల్లుల ద్వారా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు మహిళలు రంగులను కొనుగోలు చేశారు. పలువురు అధికారులు ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన వాయుపుత్ర ఆటోయూనియన్ శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆటోయూనియన్ అధ్యక్షుడు చాంద్‌పాషా, ఉపాధ్యక్షుడు మేకల కుమార్, యూనియన్ సభ్యులు చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ యాదవ్, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ దేవయ్య సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గాజుల రేణుక అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, వైద్యం కోసం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రూ.2లక్షల ఎల్‌వోసీ అందించినట్లు సర్పంచ్ గుండేటి మధు శనివారం తెలిపారు. కుటుంబసభ్యులు, సర్పంచ్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- 21 అంశాలు ఆమోదం
- కౌన్సిలర్ కనకయ్య మృతికి సంతాపం



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్

సుల్తానాబాద్: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యలయంలో చైర్ పర్సన్ ముత్యం సునీత అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ముందుగా ఇటీవల మృతి చెందిన 13 వ కౌన్సిలర్ సిద్ధ కనకయ్యకు పాలకవర్గం సిబ్బంది నివాళి అర్పించి, 2 నిమిషాల మౌనం పాటించారు. 22 అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించి 21 అంశాలకు ఆమోదించినట్లు తెలిపారు. 1 అంశాన్ని వాయిదా వేశామని తెలిపారు. ఎజెండా అంశాల్లో సుల్తానాబాద్ పట్టణానికి 20.66 చ. కి. మీ. ల విస్తీర్ణంతో మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు ఆమోదం తెలిపారు. పూసాల శ్మశానవాటికలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఎలక్ట్రిక్ పోల్ త్రీఫేస్ వైర్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇతర అంశాలపై కౌన్సిలర్లతో చర్చించి ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ కొండ్ర నరసింహ, వైస్‌చైర్మన్ బిరుదు సమత, కౌన్సిలర్లు ఊట్ల వరప్రదీప్, రాజయ్య, సునీత, గొట్టం లక్ష్మి, మల్లయ్య, తిరుపతి, మమత, జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఆందోళన



ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప స్వాములు

సుల్తానాబాద్: అయ్యప్ప స్వామిని అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేశ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాటేటి శ్రీనివాస్, ముత్యం రమేశ్, టీకే తిరుపతి, శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: హిందూ దేవతలు, అయ్యప్ప స్వామి ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ అనే నాస్తికుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యైటింక్లయిన్ కాలనీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్ష పరులు, బీజేవైఎం నాయకులు శనివారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంట ప్రభాకర్ రెడ్డి, కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, స్టాలిన్ గౌడ్, వీరారెడ్డి, కండెం సురేష్, విజేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు, స్వాములు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: హిందూ దేవతల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్ పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హిందూ సంఘాల సభ్యులు కమాన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సుల్తానాబాద్‌రూరల్: హిందూ దేవుళ్లను కించపరిచేల విధంగా మాట్లాడిన బైరి నరేశ్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ అమలు చేయాలని అయ్యప్ప దీక్షాపరులు శనివారం ఎస్సై ఉపేందర్‌రావుకు ఫిర్యాదు చేశారు.

ఏసీపీకి ఫిర్యాదు

రామగుండం: హిందూ మతంపై అనుచిత వ్యాఖ్యలు చేసి బైరి నరేష్, ఇతరత్రా నాస్తిక సమాజం ప్రతినిధులపై పీడీ యాక్ట్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో బైరి నరేశ్‌పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భుసిపాక సంతోష్‌కుమార్, బీజేపీ ప్రతినిధి మిట్టపల్లి సతీష్‌కుమార్ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మిల్లర్లకు పరోక్షంగా దోచిపెడుతున్న ప్రభుత్వం

పాలకుర్తి: కొనుగోలు కేంద్రాల్లో తేమ, తాలు పేరుతో కొర్రీలు పెడుతూ మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే ప్రేక్షకపాత్ర వహిస్తూ ప్రభుత్వం పరోక్షంగా మిల్లర్లకు సహకరిస్తోందని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం పాలకుర్తిలో మాట్లాడుతూ మిల్లర్లు క్వింటాల్‌కు 5 నుంచి 15 కిలోల వరకు తరుగు పేరుతో రైతులకు కోత విధిస్తూ నిలువు దోపిడీకి గురిచేస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా రైతుబంధు పేరుతో రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ముక్కెర శ్రీనివాస్, పాత రవీందర్, అన్నం కృష్ణ, తలారీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరం

కాల్వశ్రీరాంపూర్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవని ఎంపీడీవో రామ్మోహనాచారి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీధుల్లో, ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటించాలని, మంచినీటి బావుల్లో క్లోరినేష్ చేయాలని, మరుగుదొడ్లు తప్పని సరిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం అడ్వాన్స్‌గా 2న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, సూపరింటెండెంట్ సురేశ్, పంపీవో గోవర్ధన్, సూపరింటెండెంట్ సురేశ్, ఏపీవో, కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చందర్

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ పరిధిలోని 12వ, 13వ డివిజన్లలో శనివారం పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావుతో కలిసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కరోనా సమయంలో అభివృద్ధి కొంత వెనుకబడిందని, ప్రస్తుతం కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్లో సుమారు రూ.కోటి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు బొడ్డు రజిత, అడ్డాల గట్టయ్య, నాయకులు బొడ్డు రవీందర్, రాకం వేణు, అడ్డాల రామస్వామి, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రాలు అందజేత

గోదావరిఖని: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స కోసం ఎల్‌వోసీ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం తన స్వగృహంలో ఎల్‌వోసీ పత్రాలు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న అడిచెర్ల శంకర్‌కు రూ.2.50లక్షలు, తాండ్ర రమేశ్ రూ.2.50, తోకల నర్సమ్మ రూ.2లక్షలు, సందుపట్ల సురేశ్‌కు రూ.ఒక లక్ష ఎల్‌వోసీ పత్రాలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొంత శ్రీనివాస్, తదితరులున్నారు

పాఠశాలలు విద్యార్థి భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి

గోదావరిఖనిటౌన్: విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలే విద్యార్థి భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని దుర్గానగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సిద్ధార్థ స్కూల్ న్యూఇయర్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు తానిపర్తి గోపాల్‌రావు, కొటం బాపు, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి



సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

జూలపల్లి: అంతర్గత రోడ్ల నిర్మాణంతో పల్లెలు ప్రగతి సాధిస్తాయని ఎంపీపీ కుసుకుంట్ల రమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ 11,12 వార్డులలో పంచాయతీ నిధులు రూ. 8 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ నర్సింహయాదవ్‌తో కలిసి భూమి పూజ చేశారు. పల్లెలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. కార్యక్రమంలో జూలపల్లి పీఏ సీ ఎస్ అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లోక రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ మహేశ్, కోఆప్షన్ సభ్యుడు లాల్ మహ్మద్,వార్డు సభ్యులు, యువజన నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

ధర్మారం: ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆయిల్‌పామ్ మొక్కలను నాటి అధిక లాభాలు గడించాలని మండల ఉద్యాన అధికారి జ్యోతి సూచించారు. ధర్మారం మండలం ఖానంపెల్లి గ్రామానికి చెందిన ఆరే నర్సయ్య, ఆరే సతీశ్‌కు చెందిన 6 ఎకరాల వ్యవసాయ భూమిలో పెద్దపల్లి జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఎకరం పొలంలో 57 మొక్కలు నాటుకోవాలని, ఈ పంటకు కోతులు, పందుల బెడద ఉండదన్నారు. ఒకసారి నాటితే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డు అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత

సుల్తానాబాద్/ఎలిగేడు: ఎలిగేడుకు చెందిన రిటైర్డ్ హెచ్ఎం అల్లం భాగ్యలక్ష్మి, సత్యనారాయణ దంపతులు దివ్యాంగురాలు వెంగళదాస్ విజయకు శనివారం వీల్ చైర్ అందజేశారు. సామాజిక కార్యకర్త తుమ్మ రాజుకుమార్ సహకారంతో రిటైర్డ్ హెచ్ఎం దంపతులు సన్మానించి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బూర్ల సింధుజ, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జూలపల్లి: మండల పరిధిలోని వడ్కాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి నిరుపేద కుటుంబాలను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు పరామర్శించారు. వడ్కాపూర్ గ్రామానికి చెందిన మేకల చంద్రమ్మ, కన్నం చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మాంకాళి అంజయ్య,కొండ్ర సంతోశ్,కన్నం రాంనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు మంత్రి పరామర్శ

ధర్మారం: మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండ సత్యనారాయణరెడ్డి తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మరణించగా, శనివారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సత్యనారాయణరెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ముత్యాల బలరాంరెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, చొప్పరి చంద్రయ్య, నోముల వెంకటరెడ్డి, సర్పంచ్ సురకంటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంఘర్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మంథని: ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమయ్యే రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్,ప్రైవేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వేల్పుల కుమారస్వామి కోరారు. శనివారం మంథనిలో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 10న గోదావరిఖని చౌరస్తాలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఎన్‌టీపీసీ, పెద్దపల్లి, గోదావరిఖని సెంటర్లలో సభలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సభకు ఆర్టీసీ ఉద్యోగులు, అద్దె బస్సు కార్మికులు, ఆటో, క్యాబ్,ట్రాలీ, ట్రాక్టర్ రంగాల్లో పనిచేస్తున్న అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని కోరారు.

జయంతి ఉత్సవాల ..

కమాన్‌పూర్: జనవరి 3న కాటారం మండల కేంద్రంలో నిర్వహించే సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను విజయవతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పూలే జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్‌లు నీలం సరిత, తాటికొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, కొలనూర్ డాక్టర్లు బదిలీ

ఓదెల: మండలంలోని ఓదెల, కొలనూర్ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు లావణ్య, దీప్తి శనివారం బదిలీ అయ్యారు. కొలనూర్ ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ దీప్తి సిద్దిపేట జిల్లా ములుగుకు, ఓదెలలో పనిచేస్తున్న డాక్టర్ లావణ్య రాఘవపూర్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు కౌన్సిలింగ్ తరువాత కొత్త డాక్టర్ల నియామకం జరుగుతుందని జిల్లావైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు.

పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకోవాలి

పెద్దపల్లిరూరల్: పిల్లల మానసికస్థితిగతులను అర్థం చేసుకుని వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు అనుసరించాల్సిన పద్ధతులపై మోటివేటర్ దిలీప్‌కుమార్ అవగాహన కల్పించారు. పెద్దపల్లిలో శనివారం గాయత్రీ విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమంలో మోటివేటర్ దిలీప్‌కుమార్ పలు సూచనలిచ్చారు. పిల్లలు సరైన మార్గంలో పయనించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. మొబైల్ వ్యసనం నుంచి దూరం చేసేందుకు వ్యవహరించాల్సిన తీరును వివరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.